**Sakshi**

# అటవీశాఖలో ఖాళీల భర్తీ: జోగురామన్న



హైదరాబాద్: అటవీ శాఖలోని ఉద్యోగాలన్నీ త్వరలో భర్తీ చేస్తామని అటవీ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి మాట్లాడారు. రెండు వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు. అటవీ సంపద, వన్యప్రాణులను సంరక్షించే క్రమంలో స్మగ్లర్ల చేతిలో 22 మంది అటవీ అధికారులు అమరులయ్యాయని అన్నారు. స్మగ్లర్ల బెడదను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుందని ఆయన చెప్పారు.